
ఊట్లపల్లిలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


సీతారాముల కల్యాణ మహోత్సవానికి తలంబ్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దంపతులు


కందుకూరు మండలం తిమ్మాపూర్ లో తలంబ్రాలు తీసుకొస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దంపతులు

# కమనీయం సీతారాముల కల్యాణం

- జైత్వారంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి,కమల దంపతులు

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్, మహేశ్వరం,మలక్ పేట నియోజకవర్గాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులందరూ ఉదయాన్నే ఆలయాలకు చేరుకుని స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కందుకూరు మండలం జైత్వారం, ముచ్చర్ల గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఊట్లపల్లిలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, శివపార్వతి, నంది గణపతి, సుబ్ర హ్మ ణ్య, నాగ, నవగ్రహ, ధ్వజస్తంభ, శిఖర దేవతా విగ్రహ ప్రతిష్ఠా పన కార్య క్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కర్మన్‌ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో, అంజిరెడ్డి కాలనీ పార్క్ లో సీతారాముల కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కమల దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.

–ఎల్బీనగర్/మహేశ్వరం/మలక్‌పేట


కందుకూరు మండలం జైత్వారంలో సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


మన్సురాబాద్ చౌరస్తాలో కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి


సలీంనగర్ రామాలయం కల్యాణ మహోత్సవంలో తలంబ్రాలు, ఒడిబియ్యం సమర్పించిన ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి


హస్తినాపురంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, అందోజు సత్యం చారి


కల్యాణంలో పాల్గొన్న మధుయాష్కీ గౌడ్, నల్ల రఘుమారెడ్డి దంపతులు


సైదాబాద్ ధర్మ నిలయంలో కల్యాణంలో పాల్గొన్న సినీ నటుడు తనికెళ్ల భరణి


హరిపురి కాలనీలో కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మురుకుంట్ల అరవింద్ శర్మ


సీఎస్ఆర్ కాలనీలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న అధ్యక్షుడు మెంగ సత్తిపండు, ప్రధాన కార్యదర్శి లింగయ్య యాదవ్


దిల్‌సుఖ్‌నగర్ మారుతి మందిర్ లో కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఈవో రవీందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు చిట్టెంపల్లి కిరణ్ కుమార్


హయత్ నగర్ డివిజన్ పరిధిలో సీతారాముల కల్యాణ మహోత్సవం లో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి


లింగోజిగూడ శాతవాహన నగర్ లో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


ఎన్టీఆర్ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆలయ ప్రతినిధులు


సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దీప సురేఖ భాస్కర్ రెడ్డి


మలక్ పేట హరిహర క్షేత్రంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు


బీ బ్లాక్ లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


హయత్‌నగర్ డివిజన్ సూర్యనగర్‌కాలనీలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. సీతారాముల కల్యాణంలో భక్తులు పూజలు నిర్వహించారు


కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి


శ్రీరామ్ నగర్ లో సీతారామ కల్యాణోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ శంకర్


మీర్‌పేట్‌లో కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభాకర్ రెడ్డి, రవి నాయక్, శ్రావణ్













## అభినందనీయం

సైదాబాద్, ఏప్రిల్ 6 : సమాజంలోని దివ్యాంగులకు సాయం చేయడం అభినందనీయమని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. నారాయణ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఆదివారం చంపాపేటలోని మినర్వ గార్డెన్ లోఉచిత ఆపరేషన్ ఎంపిక, కృత్రిమ అవయవాలు, కాలిపర్ కొలత శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## యువతి అదృశ్యం

మన్సురాబాద్, ఏప్రిల్ 6: యువతి అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్, హిందూ అరణ్య అపార్ట్‌మెంట్స్‌లో నివసించే సంకేపల్లి నరసింహారెడ్డి కూతురు నిహారిక నగరంలోని ఓ కంపెనీలో ప్రైవేటు ఉద్యోగం చేస్తుంది. శనివారం ఉదయం ఇంట్లోవారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. తండ్రి నరసింహారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## నిందితుల రిమాండ్

బడంగ్ పేట్, ఏప్రిల్ 6: మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన శంకరయ్యను భూ వివాదంలో హత్య చేసిన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల రెండో తేదీన అదే గ్రామానికి చెందిన ప్రశాంత్ సుఫారీ తీసుకొని ద్విచక్ర వాహనంపై వస్తున్న శంకరయ్యను కారుతో ఢీకొట్టడంతో మరణించినట్లు తెలిపారు. నర్సింగ్‌రావు, క్రాంతి, కుమార్, గూడెప్ప శ్రీనివాస్ సహకారంతోనే హత్యకు ప్లాన్ చేసినట్టు పోలీసులు నిర్ధారించారు.

## విద్యార్థులను ప్రోత్సహించాలి

చంపాపేట, ఏప్రిల్ 6: వెన్ను తట్టి ప్రోత్సహిస్తే విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారని జగదీశ్వర్ విశ్రాంత ఐఏఎస్ అన్నారు. శనివారం రాత్రి చంపాపేట డివిజన్ కర్మన్ ఘాట్ లోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠశాల 32వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, విద్యావేత్త కొమ్మినేని వికాస్, పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ లెక్కల కృష్ణారెడ్డి, డైరెక్టర్ సుధీర్ రెడ్డి తో, కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## PUBLIC NOTICE

The general public is hereby informed that my clients 1. Sri. Chanda Srinivas, S/o. Krishna Murthy Chanda, 2. Sri. Veluguri Sreenivas Reddy, S/o. Veluguri Venkat Ram Reddy, 3. Sri. Nemarugommula Sasidhar Rao, S/o. Late Swamy Rao, 4. Sri. Adla Ravindar Reddy, S/o. Adla Jayapal Reddy, are intending to purchase the house property in respect of house No. 3-12-74/33, with total built up area of 875 sq.ft constructed on Plot No.33 admeasuring 322 sq.yds or 269.22 Sq.mtrs in Sy.No.66/7 situated at Ward No.3, Block No.9, Vishalandra Colony, Mansoorabad Village, Saroornagar Revenue Mandal, under L.B.Nagar GHMC Circle, Ranga Reddy District, Telangana State from 1. Mr. Sk. Khaja Miya, S/o. Khadar Babu, 2. Mr. Sk. Nazeer Babu, S/o. Khadar Babu, who are the owners of the said property by virtue of regd. Sale Deed Doc. No. 4430/2010, dt. 10.11.2010, Doc. No. 5421/2014 dt. 19.11.2014, Doc. No. 593/2018, dt. 31.01.2018, Doc. no. 902/2018, dt. 20.02.2018. If any person /persons having any objections, right, title, claim or interest in respect of the above house property the same may be intimated to the undersigned in writing within (15) days from the date of this publication with all relevant original documents to substantiate their claim and objections, otherwise my clients shall proceed with the transactions treating that there are no claims and objections what so ever in respect of the said property. Any claims or objections what-so-ever thereafter will neither be entertained nor be binding on my clients.

**M/s. P. PRAVEEN KUMAR**
Advocates
O/o. Plot No.11-9-27, 4th floor, A.B.Reddy Complex, Above Swiss Castle, Opp. Mahalakshmi Theatre, Mallikarjuna Nagar, Kothapet, Hyderabad-500 035. **Cell: 9848721264.**